
చాలా సందర్భాల్లో సెంటిమెంట్లకు అర్థాల్లేకపోయినా ప్రతి మనిషికి యేవో సెంటిమెంట్లుంటాయి. అలాంటప్పుడు అనగా అనగా 'ఓ రాగిడబ్బు సెంటిమెంటుకు' పెద్ద ప్రయోజనం కలిగిందని తెలిస్తే—!

# రాగిడబ్బు



బి.వి.యస్.రామారావు

ఆనాడుదయం

"ఏమండీ! లేవండీ! చూడండి-ఎంత పొద్దెక్కిందో."

"అబ్బా! వుండవే! ఇంకా తెల్లారందే!"

"ఇంకా నయం."

"అబ్బా! చలి........"

"ఛీ! పాడు. పరగడుపునె ఈ బుద్ధులేమిటండి నా జుట్టు రేపేస్తున్నారు....అయ్యో, దుద్దులు గీరేస్తున్నాయి. రాను రాను మీకు కుర్రచేష్ట లెక్కువయిపోతున్నాయి."

"అబ్బా!! కాఫీ!"

"సరే కాఫీ పట్టుగొస్తాను. మీరు నాకో హామీ ఇవ్వాలి."

"ఏమని?"

"మన అమ్మాయికి మూడు ముళ్ళు పడేదాకా మీరీ వ్యాపారానికి సెలవుపెట్టి, ఇంటిపట్టు నుంటానని."

"ఎందుకని?"

"ఎందుకేంటండి? బోలు పనులుంటాయి"

"ఏమిటో? ఆ బోల్డు."

"శుభలేఖ లేయించాలీ...."

"అవెప్పుడో ప్రింటయి.ఎడ్రస్సులతో సహా వున్నాయి. సాయంకాలం నీకు చూపించి, నువ్వెప్పుడు "సై" అంటే అప్పుడు పోస్టులో వేయమని మన గుమాస్తాకు పురమాయించాను."

"బేండు, సన్నాయివాళ్ళని మాట్లాడాలీ ..."

"అడ్వాన్సులు కూడా యిచ్చేశాను."

"వంటవాళ్ళని కుదర్చాలి."

"కుదిర్చేశానుగా."

"విడిది అదీ ఏర్పాటు చెయ్యాలి. ఈ విశాఖపట్టణంలో ఇళ్ళు కూడా దొరకవు."

"అదుగో! ఆ ఎదురుగా వున్న కొత్త

ప్రసిద్ధ నవలా రచయిత్రి ఆర్. సంధ్యాదేవి
నవరసభరితంగా సృష్టించిన నవల
ప్రేమ సామ్రాజ్యం వెల : రు. 16-50
పుస్తకం ధర M.O. పంపితే 25 పైసలకు V. P. P. లో పంపగలం.
ఆర్. సంధ్యాదేవి మరో మరపురాని నవల
'సంసార స్వప్నం' త్వరలో విడుదల
క్వాలిటీ పబ్లిషర్స్, రామమందిరంవీధి, విజయవాడ 2.

ఋణం
వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం, షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆపైన ఋణం లభించును.
వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోన్ : 395126
SUPREME CORPORATION (BANKERS)
-15, "EVEREST" 7th Floor, Near Famous cine laboratory, Tardeo Road, BOMBAY-400 034.
ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో.

సుమిత్ర అందాల పోటీ
ఇంతవరకు ఏ పత్రికా ప్రవేశపెట్టని అందాల పోటీలు
ఇది వనితలకు మాత్రమే! అందాల వనితల్లారా!!
మీ వయసు 16—25 మధ్యా? మీ అందం మీద మీకు నమ్మకం వుందా?
మీరు 'సుమిత్ర' అందాలరాణి కావాలనుకుంటున్నారా?
అయితే మరి ఇక ఆలస్యం ఎందుకు?
9"/7" (ఫుల్ ప్లేట్) సైజులో (బ్లాక్ అండ్ వైట్) బ్రెస్ట్ వరకు తీయించిన ఫోటోను (గ్లేజ్ పేపర్ ప్రింట్ కావాలని స్టూడియోలో అడగండి) సుమిత్ర కార్యాలయానికి పంపుకోవాలి.
పత్రికలో ప్రత్యేకత, నూతనత్వం కలిగి మీముందు అతి త్వరలో సింగారించుకుని రాబోతోంది. మిస్సవకండి— వనితలకిది చక్కని అవకాశం.
ఎడిటర్, సుమిత్ర
తెలుగు (నవల) మాస పత్రిక
40/1, ఎ. వి. రోడ్డు, బెంగుళూరు-2.
గమనిక : మీ ఫోటోతోపాటు మీ తండ్రి లేక గార్డియన్ అనుమతి పత్రం తప్పక జత పరచాలి. ఎంపికైన ఫోటోలు వరుసగా సుమిత్ర పత్రిక ముఖచిత్రంగా వేసే హక్కు కలిగి వుంటుంది ఆకర్షణీయమైన పారితోషికం లభించును. ఫోటోలు తిప్పి పంపుటకు వీలుగా తగు పోస్టేజి జతపరచుకోవాలి.

మేడంతా వాడుకోమని నాకు తాళాలెప్పుడో ఇచ్చేశారు."

"పందిళ్ళు. గ్రటా వేయించాలి."

"సాయంత్రానికి వేయించమంటే వేయించేస్తాను. సరేనా!"

"అయ్యో రామ! అమావాస్య దాట నీయండి."

"మరైతే నన్నింట్లో కూర్చొని ఏం చెయ్యమంటావు?"

"మీకేం. మీరు మారాజులా ఫోన్లుమీద పన్లు జరిపించేస్తారు. నా కెక్కడ తెములు తుంది. పసుపు కొట్టించాలి. అటుకులు దంపించాలి సున్నిపిండి ఆడించాలి."

"నువ్వు 'ఊ' అంటే రేపీపాటికి అవన్నీ యిక్కడుంటాయి."

"నువ్వు అనవసరంగా హైరానా పడకు."

"అలాంటే ఎలాగండీ. ఒక్కగానొక్క కూతురు. దాని పెళ్ళికీ మాత్రం కష్టపడక పోతే ఎలా?"

"సరే కష్టపడు."

"మీ కన్నీ వేళాకోళంగానే వుంటాయి. లగ్నం పట్టుమని నెల్లాళ్ళు కూడా లేదు. కుర్రాళ్ళిద్దరికీ ఉత్తరాలు రాసి కోడళ్ళి ద్దర్నీ అమావాస్య వెళ్ళాక విదియనాడు పంపించమనండి."

"అమావాస్యదాకా ఎందుకు? దశమి నాడే పంపించమని నిన్ననే ఫోన్లు చేశాను. సరేనా?"

"లగ్నం ముంచుకువస్తోంది. వియ్యాల వారికి లాంఛనాలు ముందుగా అందజేస్తే బావుంటుంది. వాళ్ళసలే మొహమాట స్తులు. పోనీ! మీరోసారి హైదరాబాదు వెళ్ళి, వాళ్ళకి యిచ్చేసి రాకూడదూ."

"వెళ్తాను."

"ఎప్పుడు?"

"ఇవ్వాళే."

"బడాయి."

"ఆ పేంటు జేబులో చూడు. టిక్కట్టు రిజర్వు చేశానో, లేదో."

"వియ్యపురాలికి, ముగ్గురాడబడుచులకి లాంఛనాలు పంపిస్తే బావుంటుందం టారు?"

"అయిదు వేలు"

"అదేం బావుంటుందండి. మన యిద్దరి కుర్రాళ్ళ పెళ్ళిళ్ళకి రెండు వేల అయిదు వందల చొప్పున నాకు ముట్టాయి. మనం కూడా అంతే యివ్వాలి. వాళ్ళు ఎంతో మంచివాళ్ళండి. ఆ మాటకొస్తే వాళ్ళకింకా యెక్కువ యివ్వాలంటాను."

"సరే నీ ఇష్టం."

"అయినా ఇవ్వాళ ఆదివారం. మీకు బ్యాంకులో డబ్బెవరిస్తారు?"

పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములుగల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపు పచ్చ మరియు గులాబిరంగుల జపమాలలు శిలాజిత్తు, గోరోచనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించె శ్రేష్ఠమైన రాళ్ళు లభించును. కోరినవారికి ధరలపట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

**Shree Jagdamba Bhawan**
(A. J.) SONEPAT-131001.

సినీ తారలు

శ్రీదేవి, సుజాత, జయసుధ, జయప్రదల ఫొటోల సెట్టు 5రూ. ఏయన్నార్, ఎన్టీఆర్, శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజుల ఫొటోల సెట్టు 6రూ. తెలుగు, హిందీతారల అడ్రసులు (ఫోనునంబర్లతోసహా) గల పుస్తకం 2రూ. ఎం.ఓ. చేయండి!

SUVARNA

వై.కె.మూర్తి
దాసరివారివీధి, విజయవాడ-2

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ వైద్యం

దురభ్యాసములకు లోనై, దాంపత్యసౌఖ్యం పొందలేనివార్కి హెర్నియా, చర్మవ్యాధులకు పోస్టుద్వారా వరి బీజం (బుడ్డ) ఇస్నోఫీలియా ఉబ్బసం (దమ్ము) జీర్ణాశయ (గ్యాస్ట్రిక్) మూత్ర, స్త్రీల వ్యాధులకు ఆపరేషన్ లేకుండా చికిత్స చేయబడును. -రండి

డా॥ దేవర
బ్రాడీపేట, గుంటూరు. A.P.

3/1





"నిన్ననే డ్రాఫ్టు తీసుకున్నాను. చొక్కా జేబులో వుంది చూడు."

"ఇరవై వేలే!"

"వియ్యపురాలికి అయిదు. ముగ్గురాడబడుచులకీ మూడైదులు. ఏమండీ! మీది చాలా మంచి మనసండీ."

.... .... ....

"ఛీ! వదలండి, పట్టపగలు మీ దగ్గరికి రావాలంటే భయంగా వుంది."

"మన అమ్మాయికి రాజాలాంటి సంబంధం దొరికింది."

"దానికేం లోటు. అందంలో నీపోలిక, తెలివితేటల్లో నా పోలిక."

"అంటే నాకు తెలివితేటలు లేవనేగా మీ అర్థం."

"అంటే నేనందంగా లేననేగా నీ అర్థం."

"నేనలా అన్నానా!"

"పోనీ నేనలా అన్నానా!"

"అబ్బ! వుండండి. ఇన్నేళ్ళొచ్చినా మీ చిలిపిచేష్టలు పోనిచ్చుకోలేదు. ఎదిగిన ఆడపిల్ల యింట్లో వుంది."

*        *        *

"ఏ ట్రయిను కెల్తారు."

"గోదావరి ఎక్స్‌ప్రెస్సు సాయంత్రం అయిదు."

"అయిదుగంటలకి చవితి వచ్చేస్తుంది. మూడు గంటలకే బయలుదేరండి."

"అలాకానీ."

"అంతముందుగావెళ్ళి ఏంచేస్తారండి."

"అవును ఏం చెయ్యమంటావు?"

"మీ సామాన్లు సర్దుకోండి. ముందుగా 'నిర్ఘ్యం' పెడతాను."

"అయితే యింకా బోల్డు టైముంది. యిలారా."

"వద్దులెండి. రైల్లోకి ఏం వండమంటారు."

"పూర్ణంబూర్లు, రసగుల్లా, పాయసం, సంతర్పణకూర-పప్పుధప్పళం వగైరాలు. మామూలే."

"బడాయి. కాస్త మజ్జిగ పులుసు, పాటోళీ వండిస్తాను. కేరేజి మాత్రం మరిచిపోకుండా తెండి."

## ఆనాడు సాయంత్రం

"ఏవండీ! ఇవ్వాళ ట్రయిను చాలా రద్దీగా వుందండి."

"బెర్తు రిజర్వేషనుండగా ఎంత రద్దీగా వుంటే నాకేం."

"ఏవండీ! రైలు గోదావరి బ్రిడ్జి ఎక్కినపుడు, గోదాట్లో ఈ రెండు రాగి డబ్బులు వడేసి దండం పెట్టండి. మనకంతా శుభం జరుగుతుంది."

"ఎందుకూ? నా దగ్గర ఈ రూపాయి కాసు వుంది, ఇది పడేస్తా."

"ఇంకా నయం. డబ్బుంది కదా అని నోట్లకట్టలు పడేస్తాననలేదు. గోదావరి తల్లికి రాగిడబ్బే వెయ్యాలి."

"రెండు రాగి డబ్బులు ఎందుకిస్తున్నావు?"

"మీరు విసిరినప్పుడు ఒకటైనా గోదావరిలో పడుతుందని."

"సరే! అలాగే! ఇంక నువ్వు ఇంటికెళ్ళు"

"ఏవండీ! మీరా బెర్తు మార్పించుకొని మరో బెర్తు అడిగి పుచ్చుకోండి."

"దానికేం. లోయరు బెర్తు. బ్రహ్మాండంగా వుంటే."

"ఆ యిద్దరు ఆడాళ్ళతోనూ మీరు ప్రయాణం చెయ్యడం నా కిష్టం లేదండి. చూడండి. మిమ్మల్ని నమిలేటట్టు ఎలా చూస్తున్నారో. పైగా మీ బెర్తుమీదే కూర్చున్నారు."

"వాళ్ళా ముసలాయనకి సెండాఫ్ ఇవ్వడాని కొచ్చారు. నువ్వు ఇదై పోకు."

"అయితే మిగతా రెండు బెర్తులూ ఖాళీయేనా?"

"అవి అనకాపల్లి కోటా."

"అక్కడ ఆడాళ్ళు ఎక్కరని గేరంటీ ఏమిటి?"

"అంటే నీ ఉద్దేశం ఆ ఆడాళ్ళని పట్లిగ్గా ఏదో చేస్తాననేగా."

"ఛ! ఏమిటా మాటలు, వాళ్ళే మిమ్మల్నేదైనా చేస్తారని."

"అంటే నే నొట్టి వాజమ్మననేగా నీ ఉద్దేశం."

"చూశారా! నేనలా అన్నానా!"

"సరే. నువ్వింటికెళ్ళు. నేను పోయి కూర్చుంటాను"

"ఉండండి. ఆ పిల్లల్నిద్దర్నీ దిగనీండి."

"పోనీ, నువ్వెళ్ళి వాళ్ళని దిగమను."

"ఏమండీ! ఆ ముసలాయన హైదరాబాదేనా, లేక మధ్యలో దిగిపోతాడా!"

"అనకాపల్లిలో యెక్కబోయే ఆడాళ్ళ మానాన్ని సంరక్షిస్తూ వాళ్ళని నా బారి నుంచి తప్పించడానికి హైదరాబాదు దాకా వస్తున్నాడు. సరేనా!"

"పొండి. మీరు మరీనూ."

"ఆ రాగిడబ్బు మాట మర్చిపోకండేం. అది నాకు సెంటిమెంటు."

"ఎందుకు మరిచిపోతాను. నీ సెంటుమెంటు నా సెంటిమెంటు కాదా?"

"ఏవండీ. నన్నుచూస్తే ఒక్కక్షణం ఊరుకోలేరు. మరీ మూడు రోజులు ఎలా వుండగలరండీ?"

"ఉండలేను. పెట్టె. బెడ్డింగు దించేసు కొని యింటికి పోదాం పద."

"అబ్బ మీకన్నీ వేళాకోళాలే."

.... ........

"మీరు తింటే నిద్దరోతారు."

.... ........

"రాగిడబ్బులు గోదాట్లో వేసేదాకా కేరీరు విప్పద్దు."

"అసలు కేరీరే విప్పను, సరేనా."

"అలాగయితే ఆకలేసి, నీరసం వచ్చి నిద్దరోతారు. పోనీ ఆ ముసలాయన్ని జ్ఞాపకం చెయ్యమనండి."

"ఎవరు? ఆ మానసంరక్షకుణ్ణా?"

"నేనిందాకట్నించి చూస్తున్నాను ఆ ముసలాయనంటే మీకు ఎందుకంత అక్కసు పాపం!"

"సర్లే. నేను గుడ్లప్పగించి చూస్తూ కూర్చుంటాను. బ్రిడ్జి రాగానే ఈ రాగి డబ్బులు రెండూ పడేసి నీ పేరుమీద దండం పెడతాను. సరేనా?"

"ఏదో ఒక బ్రిడ్జి రాగానే ఇవి పడేసి వాలాయతి తీర్చేసుకుంటారు. నాకు తెలుసు."

"రాజమండ్రి స్టేషను దాటాక గోదావరి బ్రిడ్జెక్కి రైలు మోత ఎక్కించి నపుడు. నడి గోదాట్లో ఇవి పడేస్తాను. ఒట్టు."

"మీరెళుతున్నది శుభకార్యం మీద. ఈ విషయంలో అశ్రద్ధ చెయ్యవద్దు."

"సిగ్నలు యిచ్చేశారు. వెళ్ళు."

"హమ్మయ్య. ఆ పిశాచాలు రెండూ దిగాయి. ఇంక మీరెళ్ళి కూర్చోండి."

"ఇదిగో .... మంచినీళ్ళ చెంబు, గ్లాసు. కేరీరు-అన్నీ బుట్టలో వున్నాయి. జాగ్రత్త!"

"త్వరగా వచ్చేస్తారుకదూ!"


రీటాతో కేశ సంరక్షణ



జుట్టు అద్భుతంగా ఉండేటట్టు చేసేది రీటా. దానిలో అటువంటి శక్తీ, సువాసనా ఉన్నాయి - శిరోజాలు సహజంగా, చక్కగా పెరగడానికీ, చల్లదనానికీ, దానికదే సాటి.

రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి. మీ శిరోజాలు ఏపుగా, ఒత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా ఉంటాయి.




రీటా

నేడే ఒక సీసా కొనండి
ప్రతిచోటా దొరుకును

స్త్రీలూ పురుషులూ వాడవచ్చును

ఇప్పుడు సూపర్ ఎకానమి (100 ml) సైజులో కూడా వస్తున్నద.

మీరా సీరియల్ రచయిత్రి
లక్ష్మి
పైరెక్కు నవల



ప్రేమమందిరం
(రూ. 12/-)
మెరువబడింది!
10 రూ. M.O. చేస్తే 2 రూ.లకే
V.P. పెట్టి పంపిస్తాము
ఆంధ్రప్రదేశ్ బుక్
డిస్ట్రిబ్యూటర్స్
(3237, రాష్ట్రపతి రోడ్,
సికిందరాబాద్-
500003.

.... .... ....

"మీరు చేరగానే ఫోను చెయ్యండి"

.... .... ..

"ఇదిగో నేను దిగడుతున్నా! గోదాట్లో రాగిడబ్బులు వేయడం మరచిపోవద్దు."

## ఆనాడు రాత్రి

"హలో! హలో!"

"ఎవరు?"

"నేనే! నీ మొగుణ్ణి."

"ఇందాకనే కదండీ. ట్రయినెక్కిందీ. అప్పుడే హైదరాబాదులో ఎలా వాలారు?"

"నేను రాజమండ్రినుంచి మాట్లాడుతున్నాను"

"రాజమండ్రీయా!"

"అవును. నువ్వన్నట్లే జరిగింది. గోదాట్లో రాగిడబ్బు పడలేదు."

"మీరు రాజమండ్రి దాటకుండా గోదావరి ఎలా వచ్చిందండీ. ఇందులో ఏదో తిరకాసు వుంది."

"అబ్బ! చెప్పేది వినవే."

"నా కర్మమయిపోయింది. మీ రేదో ఇలాంటిది చేస్తారని నాకు మొదట్నుంచీ అనుమానంగానే వుంది."

"నేను నిడదవోల్లో దిగి వెనక్కి వచ్చేశానే"

"ఎందుకుట పాపం?"

"రైలు లేటయింది. నాకు నిద్ర ముంచుకు వచ్చింది. బ్రిడ్జి మోతకు లేచి డబ్బు విసిరేద్దామంటే. ఆ ముసలి పీనుగ కిటికీ తలుపు వేసేసి మేకులు కొట్టేశాడు. ఎంతకీ ఊళ్ళేదు"

"డబాయించకండి. ముందర చెప్పండి. అనకాపల్లిలో ఎంతమంది ఎక్కారు?"

"ఇద్దరే."

"ఎన్నేళ్ళుంటాయి."

"పద్దెనిమిది, ముప్పైరెండు."

"యింకా ఎందుకు బుకాయిస్తారు.

## వీధి లైట్లు

ధైర్యంగా
చీకటితో
తెల్లార్లు నిలబడి- పోరాడి
వెచ్చటి వేకువనిచ్చే
నిజమైన సైనికులు
వీధి లైట్లు!

—ఎస్. గురునాథ్

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
త్వరలో
ప్రముఖ అభ్యుదయ రచయిత
డాక్టర్
ఉప్పల లక్ష్మణరావు
'జీవిత స్మృతులు'
ప్రారంభం
వారం! వారం!

ఆ ముసలాయన్ని ఆడిపోసుకుంటా?"

"ఏమిటే నువ్వనేది?"

"ఇంతకీ మీ పక్కనున్నది పద్దెనిమిదేళ్ళదా? ముప్పైరెండేళ్ళదా?"

"అబ్బా! వాళ్ళిద్దరూ మగాళ్ళే."

"నామీద ఒట్టే."

"ఒట్టు."

"మీకు చాలా బాధగా వుందికదూ."

"నీ బొంద."

"కిటికీ తలుపులు మేకులేసేస్తే. తలుపు తీసుకొని బయటి కిటికీలోంచి విసరవచ్చు కదా!"

"ఆ పనే చేశా! అప్పటికే గోదావరి దాటేసి గట్టువచ్చేసింది."

"పోనీ తిరుగుప్రయాణంలో వెయ్యచ్చుకదా."

"ఏమో! నువ్వన్నిసార్లు గుచ్చి గుచ్చి చెప్పావు. నేనేదో సెంటిమెంటుగా ఫీలయ్యాను. నిడదవోల్లో రాజమండ్రి వెళ్ళే ట్రయిను సిద్ధంగావుంటే ఎక్కేశాను."

"ఉద్ధరించారు. మీ మకాం ఎక్కడ?"

"అప్సరా హోటల్. రూమ్ నంబరు—101."

"హోటలా! తలుపులు గట్టిగా బిగించుకోండి. ఫేను వేసుకోద్దు.

మీ కిట్టే జలుబు చేస్తుంది. రేపుదయమే ఫోనుకొట్టి లేపుతాను."

"ఎక్స్టెండ్ ప్లీజ్."

"ఇంకా యేమిటండీ. అర్థరాత్రవేళ అంకమ్మ శివాలు."

"ఏదో ఒకటి మాట్లాడవే. నాకు నిద్ర తన్నేదాకా."

"గోదావరిలో రాగిడబ్బు యెప్పుడేస్తారట ?"

"పొద్దున్న లేచి లేవడంతో ఆ పని చేసి ఈస్తుకోస్తే యెక్కేస్తా."

"పొట్లోళి పూర్తిగా తిన్నారా ?"

.... .... ....

"మజ్జిగ పులుసులో ఉప్పు తక్కువైనట్టు వుంది. విడిగా పొట్లంలో కట్టివుంచా. వేసుకోలేకపోయారా?"

.... .... ....

"ఇదిగో, మిమ్మల్నే ;... ఇంతలోనే మొద్దునిద్ర ....మిమ్మల్నే ;...ఫోను పెట్టేస్తున్నాను."

## మర్నాడుదయం

"హలో! హలో!"

"నే నే నే."

"ఏవండీ ! మీరు నిజంగా మీరు మీరేనా?"

"ఒట్టు—నీతోడు."

"హమ్మయ్య, పొద్దుట్నుంచి ఎంత కంగారుపెట్టేశారండి. ఇది మూడోసారి మీకు ఫోను చెయ్యడం. అసలు మీరు బయటికెందు కెళ్ళారు ?"

"ఎందుకేమిటి ? గోదాట్లో స్నానం చెయ్యడానికి, బ్రాహ్మడి చేత సంకల్పం చెప్పించుకొని, నువ్విచ్చిన రాగిడబ్బులు వడేసి దండం పెట్టడానికి."

"ఇంకా నయం. రాత్రికి రాత్రి మీరు ఏ టాక్సీయో కట్టించుకొని నిన్నటి పాపిష్టి రైలును బెజవాడలో పట్టుకొని యెక్కేశారేమోనని ఎంతో భయపడిపోయాను. మీ రెంతకేనా సమర్థులు."

"ఇంతకీ యేమైందే ?"

"ఏమాటమేమిటండీ ? మీరు రేడియో వినలేదా ?"

"లేదు."

"నిన్న మీ రెక్కాన రైలు. కాజీపేట అవతల గూడ్సుబండిని ఢీకొట్టి తిరగబడిందట. అందులోని ప్రయాణీకులు బతికి బట్టకడతారన్న నమ్మకం లేదట."

"అయ్య బాబోయ్."

"అవునండి. ఆ గోదావరి తల్లే మిమ్మల్ని రక్షించింది."

"కాదే! నీ పెంటిమెంటే నన్ను కాపాడింది."